
2లో

గ్రామీణ వైద్యుల సమస్యలపై సి యం చంద్రబాబుకు వినతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 29 ఆదివారం సంపుటి : 28 సంచిక : 233

# పేద ప్రజలకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తాం

## లబ్ధిదారులకు మేలు చేకూర్చటమే ఎన్డీయే లక్ష్యం



- ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్, గిద్దలూరు (సెప్టెంబర్ 28): పేద ప్రజలకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తామని, లబ్ధిదారులకు మేలు చేకూర్చటమే ఎన్డీయే లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహానిర్మాణ శాఖ, నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని రాజానగర్ లో నిర్వహించిన మన ఇళ్ళు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా రాజానగర్ లో గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు తానే ఇళ్ళు కట్టిస్తానని చెప్పిన మాటను పక్కన పెట్టి కేవలం పేద ప్రజలకు లక్ష ఎనభై వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. తాను ఏర్పాటు చేసిన కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను జగన్ రెడ్డి పేద ప్రజల పై అక్కసుతో వాటిని లబ్ధిదారులకు అందకుండా నిలిపివేశారన్నారు. కానీ 2024 లో అధికారంలోకి వచ్చిన 2లో

# తిరుమల లడ్డూ పై దుష్ప్రచారం ఇకనైనా ఆపండి

- మాజీ ఎమ్మెల్యే, వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్త అన్నా రాంబాబు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 28): తిరుమల క్షేత్ర వ్యవహారాలపై, లడ్డూ ప్రసాదం పై, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల దర్శనం పై ప్రభుత్వం,అధికార పక్షం చేస్తున్న దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్త అన్నా రాంబాబు హితవు పలికారు. వైసీపీ అధినేత 2లో

# పవిత్రప్రసాదం లడ్డూ పై సీఎం చంద్రబాబు కుట్ర

- ఎమ్మెల్యే తాటిపర్తి


2లో

# భారీగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీలు



అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 28): ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 375 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 159 మంది 2లో

## గ్రామీణ వైద్యుల సమస్యలపై సి యం చంద్రబాబుకు వినతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 28): గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి. బాలరాజు శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి పాత జి.ఓ ప్రకారం గ్రామీణ వైద్యులకి మేలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల పరిష్కరించాలని... జిల్లాకు జీవనాడి అయిన వెలుగొండ ను త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. ఈ ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని సమస్యను తెలిపారు.

## పేద ప్రజలకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తాం

మొదటి పేజీ తరువాయి

చంద్రన్న కూటమి ప్రభుత్వం లబ్దిదారుల గృహల పై ఎటువంటి పక్షపాతం లేకుండా, గృహాలు నిర్మించుకున్న కాలనీల్లో మౌలిక వసతులు, త్రాగునీరు, రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాలు వంటి వసతులను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వాలే అవుట్ లలో లబ్ధిదారులు తమ గృహా నిర్మాణాలను డిసెంబర్ నాటికీ పూర్తి చేసుకోవాలని, పేదలకు ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, హౌసింగ్ ఈఈ శర్మ, డిఈ ఖదీర్ బాషా, ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బిల్లా రమేష్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమాశ్రీరాములు, గడ్డం భాస్కర్ రెడ్డి, షెక్షావలి, దుత్తా బాల ఈశ్వరయ్య, బొంతా లక్ష్మిదేవి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## తిరుమల లడ్డూ పై దుష్ప్రచారం ఇకనైనా ఆపండి

మొదటి పేజీ తరువాయి

జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్కాపురం పట్టణం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబు నాయుడు చేస్తున్న దుష్ప్రచారపు పాపం నశించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకే చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లుగా ఉందని ఆరోపించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించు కోవడాన్ని పాలకులు కుట్రతో అడ్డుకోవడం సరికాదని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు పవిత్ర పుణ్య క్షేత్రం సందర్శనకు వెళ్తామంటేపోలీసులతో 30 యాక్ట్ ను ప్రవేశ పెట్టడం, పోలీసులను మోహరించడ మేమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, జెడ్పిటిసి నారు బాపన రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బొగ్గరపు శేషయ్య, గుంటక వెంకట రెడ్డి, పంబి వెంకటరెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, పత్తి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## భారీగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం పని చేస్తున్న స్థానాల్లో కొనసాగనున్నారని ఆమె తెలిపారు. గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు 53 మంది, గ్రేడ్ 2 కార్యదర్శులు23 మంది, గ్రేడ్ 3 కార్యదర్శులు 164 మంది, గ్రేడ్ 4 కార్యదర్శులు 138 మంది స్థాన చలనం పొందారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 27 మందిని నెల్లూరు జిల్లాకు బదిలీ చేసినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.

## అరుదైన జన్యు వ్యాధి తో నరకం చూస్తున్న అన్నదమ్ములు



గోవిందయ్య, వెంకటేశ్వర్లు

### - ఆధునిక వైద్యం కోసం ఎదురు చూపులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 28):నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం పిడికిటివారి పల్లి గ్రామానికి చెందిన పిడికిటి ఆదెయ్య, వెంకటమ్మల ద్వితీయ, తృతీయ కుమారు లైన వెంకటేశ్వర్లు, గోవిందయ్యలు స్పైనో సెరిబెల్లర్ అటాక్సియా అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నారు. రోజురోజుకూ మృత్యుముఖానికి చేరువవుతున్నారు. అన్న దమ్ములు ఇద్దరికీ 14 సంవత్సరాల వయసులో ఈ వ్యాధి సోకడం గమనార్హం. మేనరికపు వివాహం వల్ల ఈ వ్యాధి సంక్రమించిందని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి సోకిన వారికి మెదడు, అవయవాల మధ్య నియంత్రణ లోపిస్తుంది. దీని వల్ల నడకలో రోజురోజుకూ సమన్వయం కోల్పోవడం, చేతులు పట్టు కోల్పోవడం, మాటలు తడబడటం జరుగుతుంది. రోజులు గడిచేకొద్దీ ఈ సమస్య మరింత తీవ్రమై మంచానికే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం అన్నదమ్ముల ఇద్దరిలో వెంకటేశ్వర్లు మంచానికే పరిమితమయ్యాడు. వీరి పెద్ద సోదరుడు పెద్ద వెంకటేశ్వర్లుకు కూడా ఈ వ్యాధి సోకే 30 సంవత్సరాల వయసులో మరణించాడు. డిగ్రీ, టిటిసి చదివి డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనే కాంక్షలు ఉన్న గోవిందయ్య వ్యాధి తీవ్రత పెరగడంతో ఇంటికే పరిమితమయ్యాడు. పలు ఆసుపత్రులకు వెళ్లినా చికిత్స లేదని చెప్పడంతో తీవ్ర నిరాశతో ఇంటికే పరిమితమయ్యాడు. ఈ కుటుంబం ఆధునిక వైద్య చికిత్స సహాయం కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటోంది.

## ఆదినారాయణ, సీతారాం ఏచూరి లకు నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 28): మార్కాపురం ప్రెస్ క్లబ్ లో శనివారం హైదారాబాద్ ఈటీవీ బ్యూరో చీఫ్ తన్నీరు ఆదినారాయణ, సీతారాం ఏచూరి లకు సంతాప సభ నిర్వహించారు. పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి బ్యూరో స్థాయికి వెళ్లిన ఆదినారాయణ వ్యక్తిత్వం చాలా మంచిదని ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు గుర్తు చేసుకున్నారు.

## కూటమి ప్రభుత్వానికి బుద్ధి రావాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 28): అతి పవిత్రమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారాలకు తెరలేపిందని ఆ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చేయాలంటూ వైకాపా శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించాయి. తిరుపతి లడ్డు విషయంలో తప్పు జరగకపోయినా జరిగిందంటూ గ్లోబల్ ప్రచారాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరిట అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలో విఫలం కావడంతో రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తారన్న అనుమానంతోనే ఇటువంటి గ్లోబల్ ప్రచారాలకు తెర తీశారని విమర్శించారు. తప్పు జరగలేదని అంటూనే తప్పు జరిగిందని తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకుంటామని ఒకవైపు ప్రచారాలు నిర్వహిస్తూ పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ మరోవైపు మేము అడ్డుకొనడం లేదంటూ పత్రికా ప్రకటనలు ఇవ్వడం ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ పనితీరు అంతా ఏరు దాటాక తెప్ప తగలేసే రీతిలో ఉంటుందన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు కేవలం వంద రోజులలోనే అర్థం చేసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తుండడంతోనే కూటమి ప్రభుత్వం పరమ పవిత్రమైన తిరుపతి వెంకన్న స్వామి విషయంలో ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో సైతం ఇదే రీతిలో తిరుపతి వెంకన్న స్వామి పై విషప్రచారాలు నిర్వహించారని వారు గుర్తు చేశారు. ఈ దగాకోరు ప్రభుత్వానికి బుద్ధి రావాలంటూ ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ అరుణబాయి జెడ్పిటిసి చేదురి విజయభాస్కర్, జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎస్టి నాయకులు రాములు నాయక్ తదితరులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నూకసాని బాలాజీ ని అభినందించిన టిడిపి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 28): రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూకసాని బాలాజీ ని తెదేపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ, పూల బోకేతో అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టీడీపీ నాయకులు రాచపూడి నాగరాజు, ఆలంపల్లి వెంకటేశ్వర్లు లు ఉన్నారు.

## అగ్రికల్చర్ అసిస్టెంట్ కు గౌరవ డాక్టరేట్




అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్ 28): మండలంలోని రాజుపాలెం పంచాయతీలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కందుల హనుమంతా రెడ్డికి గౌరవ డాక్టరేట్ దక్కింది. శనివారం తమిళనాడులోని హొసూర్ లో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ (యు ఎస్ ఎ) కందుల హనుమంతా రెడ్డి కి గౌరవ డాక్టరేట్ అందించింది. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించడంతో పాటు గత పది సంవత్సరాలుగా స్థానిక ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న హనుమంత రెడ్డిని సంస్థ గుర్తించి డాక్టరేట్ అందించింది. డాక్టరేట్ అందుకున్న హనుమంత రెడ్డిని స్థానిక ప్రజలతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

## ఎన్ వై కే ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 28): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ యూత్ వాలంటీర్ శ్రీధర సాయి సుబ్బారావు పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు తో కలసి ప్లాస్టిక్ ను ఏరివేశారు. అదేవిధంగా చెత్తను ఏరివేసి పరిశుభ్రంగా చేశారు. అనంతరం ప్లాస్టిక్ మొత్తాన్ని కవర్ల లో వేసి నింపారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాలుని రమేష్ , ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్యాం సుధాకర్, ఎన్ సీసీ, దీక్షా యువజన సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## ఆకుకూరలు...చిరు ధాన్యాల ద్వారానే ఆరోగ్యం



అగ్ని న్యూస్,దోర్నాల (సెప్టెంబర్ 28): ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దారవీడు మండల పరిధిలోని పెద్దారవీడు, సుంకేసుల సెక్టార్ లోని అంగన్వాడి కార్యకర్తలతో శనివారం సెక్టార్ సమావేశం మార్కాపూర్ రూరల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దోర్నాల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషణ మాసోత్సవాన్ని నిర్వహించవలసిన అవసరం , ఆకుకూరలు, చిరుధాన్యాలు తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అందరికీ వివరించారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎం డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే విధానాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పద్మావతి, సుంకేసుల సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, పెద్దారవీడు సెక్టార్ సూపర్వైజర్ అంజమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుష్ప్రచారం ఇకనైనా ఆపండి



**- వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి**

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 28): తిరుమలలో లడ్డు ప్రసాద విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ దోర్నాలలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. వైసిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిప ర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంటా రమణారెడ్డి మాట్లాడుతూ తిరుమల క్షేత్ర వ్యవహారాలపై లడ్డు ప్రసాదం పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల దర్శనం పై ప్రభుత్వం అధికార పక్షం దుష్ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, గుమ్మ ఎల్లేష్, చంద్రకాంత్ నాయక్ ,యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, వల్లపు నేని పవన్ కుమార్, ఒంటేరు నాగేశ్వరరావు, ఒంటేరు రమణయ్య , లాలు నాయక్ మాజీ ఎంపీటీసీ రావి క్రింది. రామరావు,మండ్ల.రమణయ్య.యక్కంటి లింగారెడ్డి. యక్కంటి సుబ్బారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, జోగి వెంకటనారాయణ, అల్లు ఆంజనేయ రెడ్డి, యం. తిరుపతిరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధపు ప్రచారంతో మహాపచారం చేసిన చంద్రబాబు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 28):తిరుమల లడ్డు ప్రసాదం పవిత్రతపై రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తు ఒదంటూ అబద్ధపు మాటలు ప్రక్షాళన చేయాలని కోరుతూ పెద్దారవీడు మండలంలోని రాజంపల్లి గ్రామంలోని గొ ద్రాలికొండ తిరుమల నాథ స్వామి ఆలయంలో జడ్పీటిసి ఏరువ చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏరువా చలమారెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రాష్ట్రం యావత్తు భక్తుల మనోభావాలను ఇబ్బంది పడేటటువంటి పరిణామాలకు సృష్టి పలకాలనే లక్ష్యంతో, లడ్డు తయారీలో నిజంగా కల్తీ జరిగి ఉంటే ఆ దేవుడు భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా ఆ దేవుడి దోషులను శిక్షించాలని శ్రీ గొద్రాలి కొండ తిరుమలనాథ స్వామి కి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు లో విచారణ జరిపి నిరూపణ అయితే ఏ పార్టీ వారినైనా శిక్షించాలి కానీ ప్రజల భక్తుల మనోభావాల తోటి ఈ విధంగా రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదు అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్ ,మండల వైసిపి సీనియర్ నాయకులు వల్లేల ఈశ్వర్ రెడ్డి, వెన్న శివ కృష్ణారెడ్డి, సేనా రెడ్డి ,ధర్గనాల వెంకటరెడ్డి, కాసు వెంకటరెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, దండ రామకృష్ణారెడ్డి, సర్పంచులు రామాంజనేయ రెడ్డి,అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, పొందుగుల వెంకటరెడ్డి, మూల రమణారెడ్డి, ఏరువా వెంకటేశ్వర రెడ్డి లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ లో ఎకెవికె ప్రాజెక్టుకు ప్రథమస్థానం



అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 28): జిల్లా యువజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ లో వైజ్ఞాన విభాగానికి సంబంధించి ఎకెవికె కళాశాల సీనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థి రవి శంకర్ లైట్ కమ్యూనికేషన్ ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. డిసెంబర్ 2024 లో రాష్ట్ర స్థాయి యూత్ ఫెస్ట్ కు ఈ ప్రాజెక్టు ఎంపిక అయినది అని కళాశాల కార్యదర్శి చెంచు రామయ్య తెలిపారు.ఈ నెల 20 వ తేదీన క్విస్ కళాశాలలో నిర్వహించబడిన ఈ యూత్ ఫెస్టివల్ లో డిగ్రీ , బీటెక్, పిజి విద్యార్థుల ప్రాజెక్టులతో పోటీపడి ఎకెవికె కళాశాల ప్రాజెక్టు ప్రథమ స్థానం సాధించడం విశేషం అని ప్రిన్సిపల్, కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవం







అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 28): పట్టణంలోని కోడ్ నం 46 అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైసర్ కే రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భవతులు బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ కు కావలసిన పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే లక్ష్మి నారాయణమ్మ, అశ్వినిధనలక్ష్మి, వెంకటరత్నం, పద్మ ,ఆయా మాధవి, గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరైనారు.

# బీసీ భవన్ లో ఘనంగా గుర్రం జాషువా జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 28): అభ్యుదయ కవి, పద్మభూషణ్ స్వర్గీయ గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమాన్ని శనివారం బీసీ భవన్ లో ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఉపయోగపడే అనేక రచనలు చేసినటువంటి గొప్ప కవి దార్శనికుడు బహుజన మేధావి అయినటువంటి గుర్రం జాషువా యాదవ్ అనేక మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ అభిప్రాయపడ్డారు. వినుకొండ ప్రాంతంలో పుట్టి పేరెన్నిక కన్న గుర్రం జాషువా కవి లోకంలో ఒక కలికితురాయని పలువురు బీసీలు కొనియాడారు. వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్, శ్రీశైలం దేవస్థానం యాదవ సత్ర కమిటీ మాజీ ఉపాధ్యక్షులు సాదం వీరయ్య యాదవ్, కలవకూరి అబ్రహం రాజ్ కుమార్, సి హెచ్ పురుషోత్తం, నాగం రామకృష్ణ వెంకటేష్, రాంబాబు ముదిరాజ్ పాల్గొన్నారు.



## సమాజ సేవకుడు, రక్త దాత పివి సురేష్ కు డాక్టరేట్ ప్రధానం




అగ్ని న్యూస్,వినుకొండ (సెప్టెంబర్ 28): అందరికీ ఆప్తులు,సమాజ సేవకుడు, రక్త దాత, వినుకొండ వాసిబెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డు గ్రహీత పివీ సురేష్ బాబుకు డాక్టరేట్ అవార్డు వరించింది. ప్రతిష్టాత్మక వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ ( డబ్ల్యూహెచ్ఆర్ పిసి) వారిచే ఢిల్లీ లోని అశోక హెూటల్ నందు శనివారం గౌరవ డాక్టరేట్ అవార్డు ని కేంద్ర మాజీమంత్రి షహనాజ్ హుస్సేన్ చేతుల మీదుగా పివీ సురేష్ బాబు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాల హై కమీషనర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని ప్రముఖులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్ 28): వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో,మార్కాపురం నియోజకవర్గ పరిధిలో పలు ఆలయాల్లో అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు, భక్తుల మనోభావాలను తక్కువ చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవర్తించారని ఆయన పాపాన్ని ప్రక్షాళన చేయాలని దేవుని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కాపురం, వెలుగొండ ఆలయాల్లో పూజల అనంతరం పొదిలి పట్టణం లోని శ్రావణి ఎస్టేట్ నందలి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు తిరుమల ప్రసాదం పేరంతో చేస్తున్న పాపాన్ని ప్రక్షాళన చేయాలని ప్రార్థిస్తూ పూజలు చేశారు. ప్రజలు, పాలకుల మాటలను ,కొన్ని రాజకీయ పార్టీలు జగన్మోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా, వైకాపా కి వ్యతిరేకంగా అమలు చేస్తున్న కుట్రలను గమనిస్తున్నారని, సమీప భవిష్యత్తులోనే ప్రజలు పాలకులపై తిరగబడతారని హెచ్చరించారు. ఇప్పటికైనా దేవుని విషయంలో, మత, ఆచార వ్యవహారాల్లో రాజకీయం చేయడం మానుకోవాలన్నారు.



# ఇడుపూరు లో మన ఇల్లు మన గౌరవం



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 28): మార్కాపురం మండలం ఇడుపూరు పంచాయతీలో శనివారం లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లబ్ధిదారులకు మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇప్పటికే ఇల్లు మంజూరై ఇల్లు కట్టు కొనుచున్న, ఇల్లు కట్టుకొనబోయే లబ్దిదారులు పి.ఎమ్.ఎ.వై 1.0 మార్చి 2025 తో ముగియనున్నదని, లబ్దిదారులు త్వరితగతిన మీ గృహాల నిర్మాణము పూర్తి చేసుకొనవలనని అధికారులు సూచించారు. అలా చేయని యడల మీకు రావలసిన ప్రభుత్వ నిధులు ఆగిపోయాయని స్పష్టం చేశారు. పి.ఎమ్.ఎ.వై 1.0 లో గృహములు మంజూరు అయిన లబ్ధదారులు ఎట్టి పరిస్థితులలోను పి.ఎమ్.ఎ.వై 2.0 లోకి మార్చబడరని తెలియజేశారు.అలాగే మార్చి 2025 తర్వాత గృహనిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం వారి నుండి ఎటువంటి ఆర్థిక సహాయసహకారాలు అంధించబడవు అని అన్నారు. లబ్దిదారులు వారి సొంత ఖర్చులతో గృహాన్ని నిర్మించు కోవలసి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్న మహేశ్వరి సుబ్బారెడ్డి, గృహ నిర్మాణ శాఖ డి ఈ పవన్ కుమార్ ఈవోపీఆర్డి రామ్మోహన్ రెడ్డి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ కరిముల్లా టిడిపి నాయకులు అల్లూరయ్య, నాగేంద్ర, గాలయ్య ,జనసేన నాయకులు ఆదినారాయణ లు పాల్గొన్నారు.

# హాస్టల్స్ తనిఖీ చేసిన లీగల్ సెల్ అథారిటీ





అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్ 28): ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు శనివారం పొదిలి జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి.శ్రీప్రత్యూష స్థానిక ఎస్సి, బీసీ బాలికల హాస్టల్ , ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్స్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈసందర్భంగా హాస్టల్ ఉన్న బాల, బాలికలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి హాస్టల్ లో విద్యార్థులకు అందించే భోజనం కూడ స్వయంగా రుచి చూసారు.హాస్టల్ వార్డెన్ లు ఏమైనా అవకతవకలు చేసినా, ఇబ్బంది పెట్టినా సంభంధిత శాఖ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

# పవిత్రప్రసాదం లడ్డూ పై సీఎం చంద్రబాబు కుట్ర

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్ 28): రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోందని దేవుడి దగ్గరకు వెళ్లే కార్యక్రమాన్ని కూడా అడ్డుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన తిరుమల స్వామి వారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుమల పవిత్రత, స్వామివారి ప్రసాదం విశిష్టతను, తిరుమల తిరుపతి దేవస్థానం పేరు ప్రఖ్యాతులను రాజకీయ దుర్బుద్ధి తో, జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారైనట్టుగా, ఒక జరగని విషయాన్ని జరిగినట్లుగా.. ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా.. సీఎం స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు తెలిసి తెలిసి అబద్దాలు ఆడుతూ,అసత్యాలు పలుకుతూ.. స్వామి వారి పేరు ప్రఖ్యాతులను, తిరుపతి లడ్డూ విశిష్టతను దగ్గరుండి అపవిత్రం చేసే దుష్ట పన్నాగానికి పూనుకున్నాడని ఎద్దేవా చేశారు.సాక్షాత్తూ ఒక ముఖ్యమంత్రి మత కల్లోలాలు జరగాలని కుట్రలు చేస్తుంటే రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడతారు అని భయమేస్తుందనీ,చంద్రబాబు చేసిన ఈ ఘోర పాపానికి శిక్ష, ప్రజలకు కలగకూడదని కోరుకుంటూ, తప్పు చేసింది ప్రజలు కాదు, స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబేనని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి తెలియ చేయాలనే సంకల్పంతో వైయస్ జగన్ ఆదేశాల మేరకు తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు.ఘోర అపచారం చేసి, వెంకటేశ్వరస్వామిని పలచన చేస్తూ, ఆయన ప్రసాదాన్ని లోకువ చేస్తూ..పచ్చి అబద్దాలు ఆడుతూ,క్షుద్ర వ్యాఖ్యానాలు చేసిన చంద్రబాబు కు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామివారిని మనసారా కోరుకుంటున్నట్లు తాటిపర్తి చంద్ర శేఖర్ తెలిపారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)